## యువతకు 'వివేకానందుడు' స్ఫూర్తి...



4లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 13, జనవరి 2025 పేజీలు 11





# సంక్షేమ పథకాలపై ఉమ్మడి జిల్లా

# కార్యాచరణ సమన్వయ సమావేశం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 12, ప్రజా జ్యోతి:** ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ...

11లో..

# యువత స్వామీ వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి..!







**–16 వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న**

**సంగెం,(ప్రజాజ్యోతి):** యువత స్వామీ వివేకానందను ఆదర్శంగా తీసుకోని,ముందుకు నడవాలని గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న అన్నారు.ఆదివారం రోజున స్వామి వివేకానంద జయంతి వేడుకలు పరకాల నియోజకవర్గం 16వ డివిజన్ ధర్మారంలో డివిజన్ అధ్యక్షురాలు జలిగపు ప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డివిజన్ లోని నాయకులు హాజరై వివేకానందునికి ఘన నివాళులు అర్పించి,పండ్లు పంపిణీ చేశారు.అనంతరం 16వ డివిజన్ నూతన అధ్యక్షురాలిగా జలిగపు ప్రసన్న బాధ్యతల స్వీకరించడం జరిగింది.ఇటీవలే పరకాల నియోజకవర్గం 16వ డివిజన్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన జాలిగపు ప్రసన్నకి పూర్వ అధ్యక్షులు గోదాసి అశ్విని కుమార్ డివిజన్ బాధ్యతలు అప్పగించారు.డివిజన్ ని మరింత బలోపేతం చేయాలని,అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు.జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విని కుమార్ కు డివిజన్ ప్రజాప్రతినిధులు శు భాకాంక్షలు తెలిపారు.వరుసగా రెండు పర్యాయాలు డివిజన్ అధ్యక్షులుగా తన సేవలు అందించిన గోదాసి అశ్విని కుమార్ ను ఇటీవల జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించిన విషయం తెలిసిందే.డివిజన్ పరిధిలోని నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ అశ్విని కుమార్ ను నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్,జిల్లా కామర్స్ సెల్ కన్వీనర్ ఆరె కుమార్,జిల్లా మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బండారు కళ్యాణి,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతాల శ్రీనివాస్,శక్తి కేంద్ర ఇన్చార్జిలు బైకని వెంకటేష్,సబావత్ నాగరాజు,ల్యాద రాజేష్,బొమ్మగాని దిలీప్ కుమార్,సుంకరి రాజు,బైకని నాగరాజు,పొలబోయిన నవీన్,బలభద్ర సరిత,బూస రాజేష్,అశోక్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# గృహ విద్యుత్ సమస్యకు స్వస్తి



## – హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

**గార్ల,జనవరి 12 (ప్రజా జ్యోతి):** గార్ల మండలం చిన్న బంజర గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గృహాలకు వినియోగించే సింగిల్ ఫేస్ విద్యుత్ లోవోల్టేజ్ సమస్య వల్ల అనేక ఇబ్బందులకు గురిఅయి విద్యుత్ మోటర్లు,ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు ,టీవీలు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన పరిస్థితి ఉండేది. లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కై మండల విద్యుత్ శాఖ ఏఈ మహేంద్ర బాబు కి ఫిర్యాదు చేయగా పై అధికారులకు సంప్రదించి 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయించి, మరమ్మతు చేయించారు. విద్యుత్ సమస్యలు రాకుండా ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి మరమత్తు చేయించినందుకు విద్యుత్ శాఖ అధికారులకు చిన్న బంజారా గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటన ప్రకారం

**– రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాల్సిందే....**

**– రెండు లక్షలు ప్రతి రైతుకు రుణమాఫీ చేయాల్సిందే..**

**15,000/– ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్**

**ఏనుగల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బ్యాంకు ముందు ధర్నా చేసిన రైతులు**

**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో బ్యాంక్ ముందు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మసాని వెంకట్ ఆధ్వర్యంలో రైతులురైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని (బి ఆర్ ఆర్ ఎస్)నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రోజు మండలంలోని ఏనుగల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బ్యాంక్ బస్టాండ్ వద్ద నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను తప్పనిసరిగా 15000 ఇవ్వాలని కోరారు. తమది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు భరోసాలో కోతలు విధించడం సరికాదని,రూ. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని కోరారు. సన్న వడ్లకు ప్రభుత్వం చెల్లించే బోనస్ సైతం రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదని, ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. మాజీ ఎయంసి డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని భావించాలంటే తప్పనిసరిగా రైతు భరోసాను రూ.15 వేలు ఎకరానికి చెల్లించాల్సిందేనని వెల్లడించారు. గత ప్రభుత్వం కరోనా కష్ట కాలంలో సైతం రైతుబంధును క్రమం తప్పకుండా రైతన్నకి అందజేసిందని గుర్తు చేశారు.హాప్రస్తుత ప్రభుత్వం సైతం అన్నదాతకు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తక్కళ్లపెల్లి భాస్కర్ రావు, మాజీ చౌటపల్లి సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు, మాజీ ఎంపీటీసీ లు కోలా మల్లయ్య, మాజీ సర్పంచ్ సంధ్య నర్సింగం, డాక్టర్ లింగమూర్తి, బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పనులకు లింకు పెట్టొద్దు

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులు**

**ఐనవోలు జనవరి 12 (ప్రజా జ్యోతి ):**



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయాలి కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఇస్తామన్నా దానికి 20 రోజులు గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లిన వారిని పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించి, దీనికి లింకు పెట్టడం సరైంది కాదని దీంతోపాటు పట్టణ ప్రాంతానికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య మండల కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, నాగరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారులలోకి వచ్చిన తర్వాత ఈ స్కీముకు గ్రామీణ ఉపాధి హామీ పనులు 20 రోజులు చేసి ఉంటేనే ఈ స్కీముకు అర్హులని షరతులు పెట్టి మరి పట్టణ ప్రాంతాలలో ఉన్న భూమి లేని వారి పరిస్థితి ఏమిటి? ఈ షరతు వల్ల పట్టణ, గ్రామీణ ప్రాంత నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కాడబోయిన లింగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పనులకు లింకు లేకుండా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని నిరుపేదలకు అందరికి షరతులు లేకుండా ఈ స్కీమ్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే భూమిలేని పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**గార్ల,జనవరి 12(ప్రజా జ్యోతి)**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత వయనాడ్ పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకట్రామయ్య ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీ మాలోత్ వెంకట్ లాల్ కేకును కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం దేవాలయాల్లో వారు చిరకాలం ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని పూజలు జరిపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో తనదైన శైలిలో ప్రజలందరిలో కలిసిపోతూ దేశాన్ని చైతన్యపరిచే దిశలో వారు వయనాడ్ పార్లమెంటు సభ్యులుగా పోటీ చేసి భారతదేశంలోని అత్యధిక మెజార్టీతో గెలిచిన మహిళగా ఉన్నారని ,గాంధీ కుటుంబంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రూపురేఖల్ని పుణికిపుచ్చుకున్న నయా ఇందిరమ్మ శ్రీమతి ప్రియాంక గాంధీ అని వారన్నారు, ఈ జన్మ దిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బనోత్ హరిరం నాయక్, దీకొండా రాము, జరుపుల పృథ్వీరాజ్ నాయక్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా, కిషన్ నాయక్, కడియం వెంకన్న, పిల్లలమర్రి వీరస్వామి, ఏదునూరి ఐలయ్య, పాలేరు వెంకటేశ్వర్లు, నాగభూషణం గారు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు 'వివేకానందుడు' స్ఫూర్తి...

**– వివేకానంద యూత్ అధ్యక్షులు వేల్పుల అఖిల్ యాదవ్**

సంగెం,(ప్రజాజ్యోతి): యువత స్వామి వివేకానందను స్ఫూరిగా తీసుకుని ముందుకు సాగాలని తిమ్మాపురం వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల అఖిల్ యాదవ్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని తిమ్మాపురం గ్రామంలో స్వామీ వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల్ యాదవ్ మాట్లాడుతూ.. యువత చేతుల్లోనే దేశభవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. యువతీ యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి ఉడుత అనిల్ యాదవ్,పరికి దీపక్,ఇటికాల



అనిల్,వర్కల ప్రదీప్, శ్రీకాంత్, రాంప్రసాద్, ప్రసాద్,రవితేజ, మణికంఠ, ఓంకార్,కోడూరి రాజు,తోట వీరయ్య పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోసీనియర్ జర్నలిస్టుకు సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11**

గణపురం మండలకేంద్రనికి చెందినసీనియర్ జర్నలిస్టు.రచయిత డాక్టర్ తాళ్లపల్లి సమ్మయ్యగౌడ్ ను భూపాలపల్లి క్యాంప్ ఆఫీస్ లోస్థానిక ఎమ్మెల్యే గ%శీ%ద్ర సత్యనారాయరావుఆదివారం ఘనంగాసత్కరించారు. ఆయన ఇటీవల గౌరవడాక్టర్ తీసుకున్నసందర్భంగా ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు.గతమూడు దశాబ్దాలుకు మించి పత్రిక సాహితిరంగంలో ఆయన చేస్తున్న విశేషకృషికి ఢిల్లీకి చెందిన ఏషియన్ యూనివర్సిటీ ఆయనకు అరుదైన డాక్టరేట్ ప్రదానం చేసింది.పత్రిక సమాజాన్ని చైతన్యపరచడానికి పత్రిక సాహిత్య రంగాలలో మునుముందు మరెన్నో సేవలు అందించాలని అందించి ప్రజలకు ప్రజల చైతన్య



పరచాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఈ సందర్భంగా అభినందించారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి22వ వార్డు కౌన్సిలర్ రవీంద్ర గౌడ్ తాళ్లపల్లి భాస్కర్ రావు ల్యాదేళ్ల యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సనాతన ధర్మాన్ని భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద

**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకనంద 162వ జయంతి సందర్భంగా వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సధర్భంగా సేవా సమితి అధ్యక్షులు చేబెల్లి మహేందర్ యాదవ్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త వివేకానంద ప్రాచ్యాత్య దేశాలలో పర్యటించిన మొట్ట మొదటి భారత సన్యాసి అని భరతమాతను ప్రపంచపు అత్యున్నత సింహాసనం మీద కూర్చున్న దృశ్యాన్ని నేను కల్లారా చూసానంటూ వందల ఏళ్ళ క్రితమే వివేకానంద చెప్పిన మాటలను నిజం చేయాలి అన్నారు. వారి చరిత్రను ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. జయంతిని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు



దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెండ్యాల దయాకర్, ఉపాధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్, బత్తిని జలెందర్, మోట పోతుల సాయిరామ్ , బుర్ర సంతోష్, కనుకుంట్ల రాజమహేందర్, దామోదరా చారి, నాగేల్లి దర్గయ్య, జి. ప్రేమిచంద్ స్థానిక పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా,డివైఎఫ్ ల అధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**గార్ల,జనవరి 12 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఐద్వా, డివైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలను ఆదివారం స్థానిక ఎస్సై ఎస్ కె. రియాజ్ పాషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రియాజ్ పాషా మాట్లాడుతూ మహిళల లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష,కార్యదర్శి లు మల్లెల నాగమణి,అలవాల సత్యవతి, డివైఎఫ్ ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య,అయా సంఘాల నాయకులు తాళ్లపల్లి రమా,సిహెచ్ మౌనిక,బి.లక్ష్మీ,కె.సుజాత,



పద్మ,డివైఎఫ్ ఐ నాయకులు కె.నరేష్, వి.ఉపేందర్, వి.చందు,సిహెచ్. కొండల్ రావు, డి.ప్రవీణ్,డివైఎఫ్ ఐ మాజీ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, అలవాల రామకృష్ణ, ఎస్.నాగరాజు ఉన్నారు.

## అట్టహాసంగా రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు

**గార్ల,జనవరి 12 ( ప్రజా జ్యోతి):** ఈ రోజు గార్ల మండల కేంద్రం లో అట్టహాసంగా నిర్వహించిన "రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్" 5 వార్షికోత్సవ వేడుకలలో గార్ల–బయ్యారం సిఐ.బి.రవికుమార్, ఎస్సై ఎస్ కె.రియాజ్ పాషా, మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్ లాల్, మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, ప్రభుత్వ వైద్య అధికారి హన్మంతరావు,



సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ల జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్,గుండా వెంకటరెడ్డి,మండల కార్యదర్శి అలవాల సత్యవతి, మాజీ ఏ.యంసి చైర్మన్ భుక్యా నాగేశ్వరరావు,ప్రముఖులు బానోత్ హతిరాం,జి.రాజారావు, ఎ.రామకృష్ణ,కమిటీ కన్వీనర్ సిహెచ్. కొండల్ రావు, కో.కన్వీనర్ వి.ప్రణయ్ కృష్ణ సభ్యులు వి.కొండయ్య, వి.ఉపేందర్,వి.శ్రీను, బి. నరేష్, చందు, కె.నరేష్,రణధీర్, వెంకటేష్, కార్తీక్,కె.సాయి, సూర్య ప్రకాష్, అజయ్, శ్రీ కాంత్,సాయి, సిద్దు, నాగమణి,గుణ్ణు,బన్ని,ప్రదీప్,సాయి,యువత, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై అధికారుల సమీక్ష

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 12**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలపై ఆదివారం అధికారులు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,స్పెషల్ ఆఫీసర్ జిల్లా వెటర్నరీ అధికారి ఏ. కుమార్ స్వామి ఎంపీడీవో, ఎల్ భాస్కర్ ఏపీవో సిహెచ్ రాజు, వ్యవసాయ అధికారి డి ఐలయ్య ల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఈ సమావేశంలో చర్చించారు. రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితా తయారీఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా అర్హులకు వ్యవసాయ కూలీలను లబ్దిదారులుగా గుర్తించేందుకు ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపిక మండల స్థాయిలో , గ్రామస్థాయిలో రెవెన్యూ, పంచాయతీ వ్యవసాయ శాఖ అధికారులతో సంబంధిత కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలు పూర్తి సమాచారంతో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ముసాయిదా జాబితాను తయారు చేసినట్లు అధికారులు తెలిపారు తేదీ 21 నుండి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా తయారుచేసిన ముసాయిదా జాబితాలను గ్రామసభలు పరిశీలనకు, అభ్యంతరాలు తెలుపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**రాయపర్తి ,జనవరి 12, ప్రజా జ్యోతి.**

మండలంలోని కొండూరు గ్రామంలో విద్యుత్ షాక్ తో మహిళ మృతిచెందిన విషాదకర సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రవణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గంగారపు ముత్తమ్మ (57) ఆదివారం ఉదయం ఇల్లు కడుగుతుండగా చీకటిగా ఉండడంతో ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులో లైట్ బుగ్గకు వైర్లు పెడుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఆమె కింద పడిపోవడంతో ఇంటి పక్క వాళ్ళు అయిన యాకయ్య కరెంట్ షాక్ కొట్టింది అని గట్టిగా కేకలు వేయడంతో వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దయాకర్ అనే అతను నాకు ఫోన్ చేసి చెప్పగా వెళ్లి చూశానని అప్పటికే ఆమె చనిపోయి తడి బండలపై పడి ఉందని ఆయన ఫిర్యాదు లో తెలిపారని ఎస్సై తెలిపారు. మృతురాలి కొడుకు గంగారపు ఎల్లయ్య ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకుని మృతురాలిని శవపంచనామా నిర్వహించి పోస్ట్ మార్టానికి తరలించినట్లు వారు తెలిపారు.

# యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద

**తొర్రూరు, జనవరి 12 ( ప్రజా జ్యోతి )**



స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొర్రూరు పట్టణంలో స్థానిక వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త వివేకానంద అని కొనియాడారు.భారత సాంస్కృతిక వైభవాన్ని విశ్వ వ్యాప్తం చేయడంతో ఆయన నిరంతరం కృషి చేశారు అని తెలిపారు.1893 చికాగో లో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో హిందుత్వాన్ని,భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేస్తూ ఆయన చేసిన ప్రసంగం ప్రపంచ వ్యాప్తంగా గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది అని తెలిపారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని,యువతే దేశాభివృద్ధికి పునాదులు అంటూ నిరంతరం యువతను ప్రోత్సాహించి స్వాతంత్ర్య సమరం లో యువత ముందుండి పోరాడేలా ప్రేరణ అందించాడని, ఆయనకు గౌరవ సూచకంగా ఆయన జన్మదినాన్ని(జనవరి 12) జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ వివేకానందుని బోధనలు స్ఫూర్తిగా తీసుకొని నిరంతరం యువతను ప్రోత్సాహించి వారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ వివేకానందుని ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు కొలుపుల శంకర్,రచ్చ కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గద్దల శేఖర్, గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్, గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్,ధరావత్ తేజస్,సిహెచ్.శ్రీనివాస్, శివ గణేష్, నిమ్మల సంపత్, కక్కెర్ల సురేష్, శివసాయి,తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు

**గణపురం, ప్రజాజ్యోతి జనవరి 12**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు పంచామృతాలు, కాళేశ్వరం త్రివేణి సంగమ జలంతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను కోటగుళ్ళు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

# కాలుష్య రహిత వాహనాల వల్ల ప్రయోజనాలు



– ఎడిఎంఎస్ బైక్ షోరూంను ప్రారంభించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్




**మరిపెడ,జనవరి12(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డా.రాంచంద్రు నాయక్ నూతన ఎడిఎంఎస్ షోరూం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా పెట్రోల్,డీజిల్ వాహనాలను నివారించే చర్యల్లో భాగంగా ఎడిఎంఎస్ ఎలక్ట్రికల్ వెహికల్స్ షో రూమ్ ప్రారంభించడం ఎంతోసంతోషదాయకమన్నారు.కాలుష్యాని నివారిస్తూ పర్యావరణ పరిరక్షణకు మోటార్ వాహనాల వాడకంలో విప్లవాత్మక మార్పులు అవసరమని, సమకాలిన పరిస్థితుల్లో ఎలక్ట్రికల్, బ్యాటరీ,చార్జింగ్ వాహనాలకు ప్రాముఖ్యత ఉందని అన్నారు.అనంతరం షోరూం నిర్వాహకులు రహీముద్దీన్ మాట్లాడుతూ,మన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నూతన షో రూమ్ ను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. రాంచంద్రు నాయక్ రిబ్బన్ కట్ చేసి షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ షో రూమ్ నందు 18 రకాల రిజిస్టర్డ్ ఆన్ రిజిస్టర్డ్ వాహనాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.పెట్రోల్ అవసరం లేకుండా దాదాపుగా ₹10 చార్జింగ్ తో 100 కిలోమీటర్లు 120 కిలోమీటర్లు 150 కిలోమీటర్ల ప్రయాణించే సౌకర్యం ఉంటుందని అన్నారు.ఈ షోరూం నందు సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, యువ నాయకులు అభినవరెడ్డి, అంబరీష,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష, షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవినాయక్,మహమ్మద్ అప్సర్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,పాషా,కారంపుడి ఉపేందర్ ముదిరెడ్డి నరేష్ రెడ్డి,అలవాల ఉపేందర్ మండల యూత్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా,యాకుబ్ పాషా, సాజిద్ ఎండీ,బయ్య లింగయ్య, షేక్ అదాం,తదితరులు పాల్గొన్నారు.

### లక్కమారి కాపు మండల
# అధ్యక్షునిగా 'పెండ్లి రాజ్ కుమార్'

**ఆత్మకూరు, జనవరి 12, ప్రజాజ్యోతి:**





లక్కమారి కాపు ఆత్మకూరు మండల అధ్యక్షునిగా 'పెండ్లి రాజ్ కుమార్' ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట మరియు పెద్దాపురం గ్రామాలకు చెందిన లక్కమారి కాపు కుల సభ్యుల సమావేశం అగ్రంపాడులోని సమ్మక్క సారక్క గద్దెల వద్ద జరిగింది. ఈ సమావేశంలో కులపరమైన అభివృద్ధి, రాజకీయ అభివృద్ధి, రిజర్వేషన్ల విధి విధానాలు, కార్పొరేషన్ ఏర్పాటుకై వినతి, సంఘ భవన నిర్మాణం గురించి విచ్చేసినటువంటి రాష్ట్రస్థాయి నాయకులు మరియు జిల్లా స్థాయి నాయకులు వివరించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని లక్కమారి కాపు కుల సభ్యులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా చెంచు ప్రభాకర్, అధ్యక్షులుగా పెండ్లి రాజుకుమార్, ఉపాధ్యక్షుడిగా పెండ్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా గోనెరాజు, సహాయ కార్యదర్శిగా ఎరుకల సుమన్, కోశాధికారిగా కడుదల రాజేందర్ మరియు సభ్యులుగా పెంతల రవి, ఎరుకల రమేష్, ఎరుకల విజేందర్, చెంచు అనిల్, మసుకు శ్రీనాథ్, గోనేమధుకర్, కొనకటి రాజకుమార్, ఊరటి కమలాకర్, గోనె హరీష్, కడుదల ప్రశాంత్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుమల నర్సిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి గోనె రవి, జిల్లా అధ్యక్షులు పెండ్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కూస రవీందర్ రెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**మహాముత్తారం,జనవరి 12. ప్రజాజ్యోతి**



స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం మరియు ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మీనాజీపేట గ్రామంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుండే ఆధ్యాత్మికతను అలవర్చుకున్న మహాయోగి ఎన్నో క్షేత్రాలు తిరిగి మన దేశ ఔన్నత్యాన్ని చాటిన భారతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. ప్రతి మాటను సూక్తిగా పలికించిన భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, స్వామి వివేకానంద అని వివరించారు.నూతన్ రాజకీయాల్లో లేడీస్ సింగం యువ రాజకీయాన్ని ముందుకు నడుపుతున్న లీడర్ రాజకీయ క్షేత్రంలో నేటితరం ధైర్యం కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు వయినాడు, ఎంపి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంట దేవేందర్ రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి నాయకులు మల్లారెడ్డి యువజన కాంగ్రెస్ మండల నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, ఓడేటి రాజేందర్ రెడ్డి తిప్పని రాజశేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానందుని జయంతి



**వరంగల్ సిటీ, జనవరి 12 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట పరిధి సాయి నగర్ లో ఆదివారం వివేకానందుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుల్లోజు కృష్ణమూర్తి, బోళ్ళ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వ్యవస్థాపక సభ్యులు మెంతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీ ఏర్పడిన తర్వాత కీర్తిశేషులు దాసి సాంబయ్య, బుల్లోజు కృష్ణమూర్తి స్వామి వివేకనంద విగ్రహాన్ని స్థాపించారని అన్నారు. వివేకానందునికి యువతతో చాలా లోతైన అనుబంధం ఉందని, అందుకే తన పుట్టినరోజు యువతకు అంకితం ఇస్తూ యువజన దినోత్సవంగా ఈ రోజున జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు తను ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వాలు ఖచ్చితంగా మారుతాయని, ఈ సందర్భంగా వివేకానందుడు యువతకు ప్రేరణనిచ్చే సూక్తులు, స్ఫూర్తివంతమైన సందేశాలు ప్రతి ఒక్కరు ఒకరికితో మరొకరు చర్చించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొడిశెట్టి శ్రీనివాసులు, అనుమాండ్ల రమేష్, కర్నె రవీందర్, ఎదిలాపురం నరసింహ చారి, పాక రమేష్ బాబు, గజ్జల సత్యనారాయణ, వెలిశాల శివకుమార్, ఎదలాపురం మురళి, కలకొండ శ్రీధర్, వాసం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# 42వ డివిజన్ లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**– పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు**

**వరంగల్ సిటీ, జనవరి 12(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 డివిజన్ రంగశాయిపేట వివేకానంద పరపతి సంఘంలో ఖిలా వరంగల్ బిజెపి మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకులు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినీత్ రావు మాట్లాడుతూ వివేకానందుడు చూపిన సన్మార్గంలో మార్గంలో యువకులంతా నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామోజు మోహనాచారి, బక్కి రంజిత్, కర్నె రవీందర్, వాసుదేవ్, అరె కార్తీక్, చాపల నాగరాజు, దుబ్యాల అశోక్, బోయిని రాజు, దారబోయిన అనిల్, విజయ్ చందర్, గాదె రాకేష్, విలాసాగరం విజయ్, కే సురేష్, బి నవీన్, కే వరుణ్, ఆదిత్య, చిన్న, బజ్జూరి విజయ్, మానుపాటి రాజు, చాపల సుదీర్, బక్కి ఇంద్రసేనా, విధూర్, మరియు మహిళా నాయకురాలు నిహారిక తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

**– క్రీడల్లో గెలుపు ఓటములు సహజం**

**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాదవరెడ్డి**

**సంగెం,(ప్రజాజ్యోతి):** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోక్లేటి మాదవరెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండలంలోని రామచంద్రపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చొల్లేటి మాధవరెడ్డి..ఆటలు ఆరోగ్యానికి మంచిదని కొనియాడారు.యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలని, గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రదర్శన లు తీయాలని,భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి సంగెం మండలానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగకు ఆటలు పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని,ఆటలు ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుందని, ఎటువంటి సామరస్యం లేకుండా ఆడుకోవాలని అన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదని గెలిచాము అని గర్వపడవద్దు.స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి.ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈకే బిక్షపతి,ఉపాధ్యక్షులు బొమ్మగాని బిక్షపతి,నాయకులు కృష్ణంరాజు,నగరబోయిన మల్లయ్య, సారయ్య,మారబోయిన రవి,దౌలత్ బాజీ గోవర్ధన్,దోపతి వీరేష్,వేల్పుల కుమార్,కత్తి నరేష్ గౌడ్,ఉడతబోయిన సదయ్య,ఉండీల రాజయ్య,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారిని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

**రాయపర్తి, జనవరి 12 ,ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పుట్ట శ్రీకాంత్ కుమార్తె మాన్విత మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు కార్దూరి రత్నాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కుమార్,ఇంతల శ్రీనివాస్, కార్దూరి కుమార్, రాజు, అనిల్, సునీల్, వెంకట్, ప్రవీణ్, సందీప్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితునికి ఎల్ఓసి అందజేసిన ఎంపీ బలరాం నాయక్

**దోర్నకల్ జనవరి 12 (ప్రజాజ్యోతి)...**



దోర్నకల్ మండలానికి చెందిన తోట కృష్ణ తలలో కంతితో బాధపడుతూ చికిత్స కొరకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేరి. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించారు. చికిత్సకు ఆర్థిక సహాయం కొరకు మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనంత ఉపేందర్ గౌడ్ సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. ఐదు లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎంపీ బలరాం నాయక్ కు బాధిత కుటుంబ సభ్యులు అవంగంటి నగేష్,అవంగంటి సతీష్,హేమంత్ లు ధన్యవాదాలు తెలిపారు.

# ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి.. భర్త కోసం భార్య రాధిక ఆవేదన

**దోర్నకల్ జనవరి 12 (ప్రజాజ్యోతి)....** రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు. కూలి పనులు చేస్తూ జీవితాన్ని నడిపిస్తూ ఉండేవాడు, విధి వక్రీకరించి కాలం తలకిందులుగా చేసిందంటూ, భార్య ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబం ముందుకు సాగని పరిస్థితి. దోర్నకల్ పట్టణానికి చెందిన బోనగిరి సురేష్ (33) రెండు మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనందునా సంబద్ధ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సహాయ సహకారాలతో వైద్యం చేస్తున్నారని తెలిపారు. మూత్రపిండాలు చెడిపోయి. గడిచిన గత నెలరోజుల నుండి 4 లక్షలు అప్పు తెచ్చి వైద్యం చేస్తున్నామని తెలిపారు. దోర్నకల్ పట్టణంలో ఓ అద్దె ఇంట్లో కాలం వెల్లదీస్తున్నారు. బోనగిరి సురేష్ మూత్రపిండాల మార్పిడి కోసం రూ. 10లక్షలకు పైగా ఖర్చువుతుందని వైద్యులు పేర్కోనడంతో చేతిలో చిల్లిగవ్వ లేని భార్య కుటుంబం దిక్కులేని స్థితిలో పడిపోయారు. కిడ్ని మార్పిడి కోసం తమకు ఆర్థిక సాయం అందించాలని బోనగిరి సురేష్ భార్య రాధిక వేడుకున్నారు.ఆస్పత్రికి వెళ్లాలన్న కనీసం దారి ఖర్చులు కూడా లేని దయనీయ పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త సురేష్ కి వైద్యానికి సాయం అందించాలని వేడుకుంటున్నారు. దాతలు ఆర్థిక సహాయం అందించాలని అనుకునేవారు. గుగుల్ పే, ఫోన్ పే నంబర్ 9652924320, బ్యాంకు అకౌంట్ నంబర్:32816664469 ఎస్బిఐ బ్యాంకు దోర్నకల్.



# ప్రజాజ్యోతి ములుగు జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన బాదం ప్రవీణ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ప్రజాజ్యోతి దినపత్రిక ములుగు జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రజాజ్యోతి ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. పత్రికలు విలువలను కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ మనుగడ సాగించాలని సూచించారు. పత్రిక విలేకరులు పత్రికల విలువలన కాపాడుకుంటూ వృత్తిని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్,కార్యాలయ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర గౌడ పరపతి సంఘ ద్వితీయ వార్షికోత్సవం

**- చిర్ర సుమన్ గౌడ్(అధ్యక్షుడు)**



**హసన్ పర్తి,జనవరి-12(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధి హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణంలో సంఘం యొక్క ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్ మాట్లాడుతూ పొదుపు అనేది వ్యక్తి యొక్క అభివృద్ధికి సహకరిస్తుందని అదేవిధంగా ఇతరులతో మానవత్వ సంబంధాలు ఏర్పడతాయని తెలియజేస్తూ సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేసిన వారికి సంఘం బలోపేతానికి సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా హాజరైన సభ్యులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి మదూరి మనోహర్ గౌడ్,చిర్ర రామన్న గౌడ్, తాటిబెట్టి రమేష్, రాజు, నాగరాజు, చలం,సంపత్, పున్నం, సత్యం,వెంకటేశ్వర్లు, దశరథం, శశిధర్,రాజ్ కుమార్, బుచ్చిరాజు,రాజేష్,వంశీ, తిరుమల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**హసన్ పర్తి,జనవరి-12(ప్రజాజ్యోతి):**



హసన్ పర్తి 66వ డివిజన్ హెూప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా హెూప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వెలుగందుల ముక్తేశ్వర్, స్థానిక కార్పొరేటర్ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ లు కలిసి స్వామి వివేకానంద గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద చేసిన గొప్ప పనులను యువత ఆదర్శంగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం దేశ సేవలో సైనికులు చేస్తున్న పాత్ర ఎంతో గొప్పది అని వారు చేసిన సేవలను స్మరిస్తూ మాజీ సైనికులకు శాలువా మరియు పూల మొక్కలతో అభినందించడం జరిగింది. అలాగే బాక్సింగ్ పోటీల్లో గెలిచిన విద్యార్థులను, వివిధ పాఠశాలలో వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులను అభినందిస్తూ వారికి పుస్తకాలు, పూల మొక్క బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు, విగ్రహ దాత స్వర్గీయులు శ్రీ మేచినేని సంపత్ రావు గారి సతీమణి సుజాత,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మార్పెల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమార్ స్వామి,హెూప్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఆలేటి సత్య ప్రకాష్ , నరేందర్ , వెలగందుల భీష్మనాదం,నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్, సుజాత స్కూల్ కరస్పాండెంట్ శాంతారామ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, సామాజిక కార్యకర్త శీలం యాదగిరి, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, భారతీయ జనతా పార్టీ నాయకులు మేకల హరిశంకర్, దాసరి రాజు, మట్టెడ సుమన్, వేల్పుల మహేందర్,కుంబర్కర్ సాయి, శంకర్,నంద రవితేజ, విద్యార్థులు, హసన్పర్తి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 12, ప్రజా జ్యోతి.**



హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను జిల్లా యువజన మరియు క్రీడాశాఖ, నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సంయుక్తంగా నిర్వహించాయి. సభకు అధ్యక్షత వహించిన జిల్లా యువజన మరియు క్రీడాశాఖ సూపరింటెండెంట్ విజయశ్రీ, ప్రధాన అతిథిగా పాల్గొన్న జాతీయ యువజన పురస్కార గ్రహీత డా. మండల పరశురాములు మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారతదేశం యొక్క గొప్ప ఆధ్యాత్మిక శిఖర పురుషుల్లో ఒకరు అని పేర్కొన్నారు. ఆయన జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించ బడుతున్నాయని, ఆయన దేశానికి ప్రతీకగా నిలిచే గొప్ప నాయకుడని తెలిపారు. స్వామి వివేకానంద యువతకు ప్రేరణగా నిలిచారని, ఆయన ఇచ్చిన నైతిక సందేశాలు గ్లోబల్ యూత్‌కి మార్గదర్శకంగా మారాయని చెప్పిన మండల పరశురాములు , నేటి యువత నైతిక విలువలను అనుసరించకపోవడం, ఎక్కువగా డ్రగ్స్ మరియు మొబైల్ ఫోన్లపై అధికంగా ఆధారపడడం దేశ యువతకు ప్రమాదకర సంకేతం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన పురస్కార గ్రహీత డా. అకులపెల్లి మధు, యువజన పురస్కార గ్రహీత గంగోజు నరేష్, జూనియర్ అసిస్టెంట్ వీ. శ్రీనివాస్, నైపుణ్యాభివృద్ధి శిక్షకులు శైలజ, సుమంద సోని, బొడ్డు నేటిషా, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా ఖాన్, తెలంగాణ సెపక్తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వెంకటాపురం జనవరి 12 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాఫెడ్ స్వచ్ఛంధ సేవ సంస్థ డైరెక్టర్ లూర్దురాజు, వె%శ%కటాపురం కోఆర్డినేటర్ జి.హనుమంతు,యనిమేటర్ పద్మ పాల్గొన్నారు.అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ..నూతన సంవత్సర మొదటి మాసంలో ప్రారంభమయ్యే తెలుగువారి పండుగలలో ముఖ్యమైనది సంక్రాంతి పండగ.కూతుళ్లు,అల్లుళ్లు,మనవళ్ళు, మనవరాళ్ల రాకతో లోగిళ్లన్నీ కళకళలాడుతూ పిండి వంటలతో గుమగుమ లాడుతూ ముంగిళ్లన్నీ అందమైన రంగవల్లుల మధ్యలో గొబ్బెమ్మలతో అలంకరించి ఆనందంగా జరుపుకునే పండుగని అన్నారు.మన సంస్కృతి,సాంప్రదాయ ఆచార వ్యవహారాలను బావి తరాలకు తెలియ చేయాలనే ఉద్దేశంతోనే ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ముగ్గుల పోటీలో నాయకులగూడెం మహిళలు పాల్గొని తీరొక్క రంగులతో అందంగా రంగవల్లులను అలంకరించారు.స్వచ్ఛంద సంస్థ పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సేవలో...మదర్ ఫౌండేషన్

**మదర్ ఫౌండేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వినయ్ భాస్కర్.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 12, ప్రజా జ్యోతి.**

గత కొన్ని సంవత్సరాలుగా సంగీత, సాహిత్య, సామాజిక, స్వచ్ఛంద సేవలు అందిస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ , బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్న మదర్ ఫౌండేషన్ ఎందరికో ఆదర్శం అని అన్నారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, వివిధ రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రతి సంవత్సరం కొన్ని వందల మందికి జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ సేవలు గొప్పవని తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలు చేయాలని, కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు,సారం రఘు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి, జనవరి 12, ప్రజా జ్యోతి.**



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఈర్ల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్, ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్. ఆర్.ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సురేందర్ నాయక్, లేతకుల సుధాకర్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, కోలా సంపత్, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, బిక్షపతి, బాధ రవి,ఈర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన ఎమ్మార్పీఎస్ నాయకునికి ఆర్థిక సాయం

**టేకుమట్ల జనవరి 12 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామ్ చెందర్ మాదిగ బస్సు ప్రయాణం చేస్తుండగా ప్రమాదవ శాత్తు కాలుకు గాయం అయిన విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చెంద్రమౌళి మాదిగ రామ్ రాం చెందర్ మాదిగను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అంబాల చెంద్రమౌళి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంతడుపుల సురేష్ మాదిగ ఎంఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ ఎం వై ఎస్ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు అక్కల రాజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ కట్కూరి కుమార్ మాదిగ గాయపడిన రామ్ చందర్ మాదిగ ను కలసి పరామర్శించారు ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు.

# ఆర్.వై.ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి

**వరంగల్ సిటీ, జనవరి 12 (ప్రజాజ్యోతి):**



నగరంలోని 42వ డివిజన్ లో రంగశాయిపేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో(ఆర్ వై ఎఫ్) జాతీయ యువజన దినోత్సవం వివేకానందుని జన్మదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్ వై ఎఫ్ కన్వీనర్ కొట్టే వినయ్ ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్లో వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివేకానందుని ఆశయాలను, సిద్ధాంతాలను పాటించాలని ఆర్ వై ఎఫ్ బాధ్యులు కోరారు. కార్యక్రమంలో రంగశాయిపేట యూత్ ఫోర్స్ బాధ్యులు కొట్టే వినయ్, రాగి శ్రీకాంత్, రావుల సురేష్, ఏలుగు రాకేష్, శెంకేశి కిరణ్, పి విక్రం, దువ్వ రాజ్ కుమార్ మరియు స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఎర్రబోయిన సాంబరాజు ఆధ్వర్యంలో త్యాగాల కుటుంబం లో పుట్టిన బిడ్డ నాయనమ్మ రూపం ధైర్యసాహసాలను పుణికిపుచ్చుకున్న నేటి ఇందిర గాంధీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వాయినడ్ పార్లమెంట్ సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్య అతిథులు మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కేక్ కట్ చేసి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ,ఐనవోలు ఉత్సవ కమిటీ సభ్యులు దారం పూర్ణ చందర్ ,ఎ ఎం సి మార్కెట్ కమిటి డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు ,పర్వతగిరి పట్టణఎంపీటీసీ మాజీ బోట్ల మహేంద్ర ,నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్యా విజేందేర్ నాయక్,మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్,యువజన కాంగ్రెస్ మండలం ప్రధాన కార్యదర్శి మాజీ పిట్టల లోకేష్, మండల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధ తాళలేక యువ కౌలు రైతు ఆత్మహత్య



**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం కొంకపాక గ్రామపంచాయతీ పరిధిలోని సోమ్లా తండాలో అప్పుల బాధతో ఓ యువ రైతు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్వామ్ల తండకు చెందిన భూక్య వెంకన్న 12 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేశారు. కొన్ని కారణాలవల్ల 12 ఎకరాలకు పెట్టిన పెట్టుబడి కూడా దిగుబడిలో రాలేదు దీంతో అప్పులు అధికామయై ఆ బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



# నూతన కమిటీ నియామకం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11**

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) భూపాలపల్లి బ్రాంచ్ కమిటీని నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షులు కోలా నాగేంద్రబాబు (చంటి) తెలిపారు. బ్రాంచ్ సెక్రటరీగా మొలుగూరి రాజు, కుక్క మూడి కుమారస్వామి, ట్రెజరర్ గా మాద వెంకట రమణారెడ్డి, సలహాదారుగా మేకల సతీష్ యాదవ్, ఆర్గనైజర్ గా సుంకరి సతీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి గా తోట అరవింద్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీగా భోగి రాజేందర్ , సెక్యూరిటీ ఫిట్ సెక్రటరీగా దేవసేన రవీందర్ యాదవ్, జంగిలి కుమారస్వామి, ఎనగంటి కుమారస్వామి యాదవ్ , బొమ్మిడిపల్లి రామకృష్ణ, మద్దెల రాహుల్, మూదం మధుకర్, అల్లి శరత్ బాబు, కస్తూరి శేఖర్, గౌడ రమేష్ లను నియమించారు. ఈ మేరకు భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం కు నియామక ప్రజలను అందజేశారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**



పర్వతగిరి మండలం జామాల్ పురం గ్రామం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాలలో జరిగిన తల్లితండ్రుల సమావేశం లో గురుకుల ప్రవేశ పరీక్ష ( టి జి సి ఈ టి-2025) పోస్టర్ ను ప్రిన్సిపల్ శైలజ రాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ రాణి మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరానికి గాను 5 తరగతిలో ప్రవేశాల కొరకు మరియు 6 నుండి 9 వ తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల (బ్యాక్ లాగ్ సీట్లు) కొరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేయుటకు చివరి తేదీ 01-02-2025 అని పరీక్ష 23-02-2025 న జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆరెస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**సంగెం,(ప్రజాజ్యోతి):** కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండలంలోని చింతలపల్లి,మొండ్రాయి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బానోతు స్వామి,కద్దూరి భద్రయ్య,వాతాళ్ళ జనార్ధన్,పరికి వెంకటయ్య కుటుంబాలను పరామర్శించి,మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని మనోధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద..

**దామెర, జనవరి 12, ప్రజాజ్యోతి:** భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి గారి సందర్భంగా మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొని వారికీ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగ్రత్తము చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్ లో యోగా వేదంత శాస్త్రములను తన ఉపన్యాసం ద్వారా, వాదన ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి దక్కిందాన్నారు. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మాత గురించి ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేసారు. భారతదేశన్ని ప్రేమించి, భారతదేశం మళ్లీ తన ప్రాచీన ఉన్నత్వాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద వారి ఉపన్యాసాలు చూసి ముగ్ధులైన అమెరికా వాసులు వారికి బ్రహ్మరథం పెట్టడం జరిగింది. ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు. పశ్చాత్య



దేశాల్లోకి అడుగుపెట్టిన మొత్తం మొదటి హిందూ సన్యాసి ఆయనే వారికీ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మాదారపు రతన్ కుమార్, బీ జె వై యం జిల్లా కోశాధికారి సూరచందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టే రమేష్, బీజేపీ దామెర మండల సోషల్ మీడియా కన్వీనర్ ఈదునూరి రాకేష్, బత్తుల సుమంత్, రమేష్, కన్నె కొమురయ్య , సంతోష్, రమణారెడ్డి, మెరుగు శీను, బూత్ అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్, ఆలేటి సాయి, సతీష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు

**శాయంపేట జనవరి 12 ప్రజా జ్యోతి :** బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త.1863 జనవరి 12 నాడు కోల్ కత్తాలో జన్మించారు. కేవలం 39 సంవత్సరాల ఆరు నెలలు జీవించారు. అంతతక్కువ వయోపరిమితిలో కూడా అనితర సాధ్యమైన పనులు నిర్వర్తించారు. ముఖ్యంగా ఒక అద్వైత వేదాంతి తొలిసారిగా పాశ్చాత్య దేశాలను పర్యటించడం ప్రపంచానికి అంతటికీ భారతీయుల ఔన్నత్యాన్ని చాటిచెప్పడం అనేవి స్వామి వివేకానందలోనే చూడగలం అన్నారు. స్వామి శిష్యులలో పాశ్చాత్యులు సైతం భారతదేశానికి ఎంతో సేవ చేశారని స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటాం అన్నారు. యుక్తవయస్సులోనే భారతీయ కీర్తిపతాకను ప్రపంచ వేదికపై రెపరెపలాడించిన మహనీయుడు యువజనులలో స్ఫూర్తి నింపితే వారే దేశానికి వెలుగునిస్తారని నమ్మిన మానవతావాది నేటికీ యువతరం హృదయాలలో ఆయన వ్యక్తిత్వం మహోన్నతంగా ప్రకాశిస్తూనే ఉంది అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా ఆయన సందేశాలు జ్ఞాపకం చేసుకొని ఆచరిద్దాం దేవుడు మానవుణ్ణి తన పోలికలతో సృష్టించాడు అనే మాట తప్పు మానవుడే దేవుణ్ణి తన పోలికలతో సృష్టించుకున్నాడు అనడం ఒప్పు విశ్వమంతటా మనం మనకు ప్రతిరూపాలుగా దేవుళ్లను సృష్టించుకుంటున్నాం అన్నారు. స్వామి వివేకానంద. ఆయన చేసిన అద్వైత వేదాంత ప్రబోధకమైన ఈ ప్రసంగం చదివితే యువజనుల్లో ఆయన రగిలించిన



స్ఫూర్తి ఎలాంటిదో అర్ధమవుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసని విద్యాసాగర్ కానుగల నాగరాజు బాసని నవీన్ కొత్తపల్లి శ్రీకాంత్ కొడపాక స్వరూప ఎర్ర రాకేష్ రెడ్డి గంగుల రమణారెడ్డి కుక్కల మహేష్ బత్తుల రవి కోమటి రాజశేఖర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ టోర్నమెంట్ పోటీలు

**భీమదేవరపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి....** అట్టహాసంగా ప్రారంభమైన మండల కబడ్డీ టోర్నమెంట్ పోటీలు జిల్లా అధ్యక్షులు అజిత్ ఖాన్ ప్రారంభించారు. ఆదివారం 24వ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ టోర్నమెంట్ భీమదేవరపల్లి జోన్ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ హాజరై మాట్లాడుతూ ఇక్కడ సెలెక్ట్ అయినవారికి హనుమకొండ క్యాంప్ లో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు అందరు కూడా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో రాణించాలని చెప్పారు .. గెలుపొందిన క్రీడాకారులకు జక్కుల అనిల్ , గొల్లెన నవ్య-హరికర్ బహుమతులు అందచేయడం జరిగింది. హన్మకొండ, వరంగల్ జిల్లాలా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 5 జోన్ల కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి ,అబ్దుల్ ఖాన్ , ఏఎస్ఐ సంపత్ , మండల కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సునీల్ ,మాజీ కబడ్డీ క్రీడాకారులు శివసారపు రవీందర్ , పోలు రవీందర్, నాగరాజు , శ్రీనివాస్, గాజుల వెంకన్న ,మాచర్ల కరుణాకర్,శ్రీకాంత్ పాల్గొన్నారు.







## ఇంటర్నేషనల్ (303) వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిగా రమేష్

**హసన్ పర్తి,జనవరి-12(ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ (303) వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిగా హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆదివారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏకశిల జయశంకర్ పార్కులో జరిగిన నూతన క్యాబినెట్ విస్తరణ సమావేశంలో ఈ అవార్డును గవర్నర్ ఎల్లగౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ (303) వాకార్స్ అసోసియేషన్ ప్రతినిధులు మారపల్లి రాంచంద్రారెడ్డి, కందుకూరి సంజీవ్, పర్శ సతీష్, హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరేల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళీ, కార్యదర్శులు వేల్పుల సంపత్ యాదవ్, పోతరాజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయక నిధి నిరుపేదలకు వరం,

**ఎమ్మెల్యే సత్యనారాయణ రావు,**



**శాయంపేటలో జనవరి 12 ప్రజా జ్యోతి :** సీఎం సహాయక నిధి నిరుపేదలకు వరం అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని గోవిందపూర్ గ్రామాన్ని సందర్శించి త్రాగు నీటి కోసం 2 లక్షల 20 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి బావిని ప్రారంభించారు.అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 24 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు 7,03,500 విలువైన చెక్కులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్, ఏఎంసి చైర్మన్ రవీందర్, చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,**

**శాయంపేట జనవరి 12 ప్రజా జ్యోతి :** స్వామి వివేకానంద యువత సమాజ అభివృద్ధికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. ఆదివారం స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మూర్తి



స్వామి వివేకానంద అన్నారు.స్వాబలంబన ప్రగతిశీల దేశం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి యువత సమాజాభివృద్ధి కోసం పట్టుదల మతసామరస్యం సేవాగుణంతో పనిచేయాలని చాటి చెప్పిన మహనీయుడు అని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి శానం కుమారస్వామి మార్కండేయ రఘు సింగ్ రవిపాల్ రాజు మారపల్లి కట్టయ్య కొమ్ముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**భీమదేవరపల్లి జనవరి 12 ప్రజాజ్యోతి...**

**భా**రతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్లోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా స్వామి వివేకానంద జయంతిని జరపడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత..భారతదేశ ఔన్యత్యాన్ని, ఆధ్యాత్మికతను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి, హిందూ వేదాంత జ్ఞాన జ్యోతిని వెలిగించిన వేకువ కిరణం, హైందవ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన భరతమాత ఆభరణం అన్నారు. అణువణువునా దేశభక్తిని నింపుకున్న ఆధ్యాత్మిక విస్ఫు కణం.. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య . జిల్లా నాయకులు మూలరాం గౌడ్. మహిళా మోర్చా నాయకురాలు అంబీర్ కవిత. మండల నాయకులు తీగల రాజు, దొంగల వేణు, దొంగల రాణా ప్రతాప్, పోడేటి బిక్షపతి,బైరి సదానందం, గద్ద రాజేందర్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి, లక్కిరెడ్డి మల్లారెడ్డి, కాలేరు వికాస్ ,గొల్లపల్లి నవీన్,అలుగు భాస్కర్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ఆత్మకూరు, జనవరి 12, ప్రజాజ్యోతి:**

ఆత్మకూరు మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ గుడి నుండి ఆత్మకూర్ పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ లో ఉన్నటువంటి స్వామి వివేకానంద విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలవేసి ఈ సందర్భంగా యువతకు మార్గ నిర్దేశకుడు అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, ఇర్సుడ్ల సదానందం, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, బీజేవైఎం కన్వీనర్ సాయి కృష్ణ, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బూత్ అధ్యక్షులు వేముల సురేష్, అల్లే మహేందర్, బూర దశరథం, బత్తిని వీరస్వామి, పోగుల యాదగిరి, జిల్లెల్ల రజనీకాంత్, పెండ్యాల సునీల్ రెడ్డి, లకిడే నాగరాజు, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, మాచర్ల స్వామి, సోమేశ్వర్, ముద్దెర గోపాల్, పీసాల సాంబయ్య, గంటా రాహుల్ రెడ్డి, మార్త రంజిత్, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ..

**ఆత్మకూరు, జనవరి 12, ప్రజాజ్యోతి:**

ఆత్మకూరు మండలం పెంచికలపెట్ మరియు ఆత్మకూరు గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు జిల్లపెల్లి అచ్చాలు, బాషబోయిన రవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సంధర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

**దామెర, జనవరి 12, ప్రజాజ్యోతి:** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లను పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, ఎస్సై శ్రీ అశోక్ పరిశీలించారు. ఆదివారం ఆలయ అర్చకులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భక్తుల కోసం క్యూ లైన్ లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును కట్టుదిట్టంగా నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. పోలీస్ అధికారుల వెంట అర్చకులు శ్రీనివాసాచార్యులు, సిబ్బంది ఉన్నారు.



## సంక్షేమ పథకాలపై ఉమ్మడి జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:** జనవరి 12, ప్రజా జ్యోతి: ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి లిరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి



వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.పాల్గొన్న కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఏ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల ఆదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో లక్ష బిల్వార్చన

**భీమదేవరపల్లి జనవరి 12 ప్రజాజ్యోతి....**



తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఘనంగా లక్ష బిల్వర్చన పూజ అర్చకులు నిర్వహించారు. ఆదివారం స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించి లక్ష బిల్వార్చన నిర్వహించడం జరిగింది. ఒక్కొక్క నామంతో స్వామివారిని కొని ఆడడం జరుగుతుంది. ఒక బిల్వ స్వామికి సమర్పిస్తే త్రిదళం ,త్రిగుణాకారం, త్రినేత్రంచ ,త్రి ఆయుధం, త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణం బిల్వాష్టకంలో చెప్పబడిన మూడు జన్మల్లో చేసిన పాపం ఒక విలువ దళం సమర్పిస్తే తొలుగుతుంది అలాంటి మహిమాన్వితమైన విలువ దళాలను లక్ష దళాలను స్వామికి సమర్పించడం జరిగింది .భక్తులందరికీ కోరిన కోరికలు నెరవేరాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త ,ధర్మకర్తలు, కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు ,అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**శాయంపేట జనవరి 12 ప్రజా జ్యోతి :** విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన మాదం కొమరయ్య 45 ఇతనికి ముగ్గురు కూతుర్లు, అదే గ్రామానికి చెందిన పిన్నింటి కిషన్ రెడ్డికి జీతం ఉండి కుటుంబాన్ని పోషించుకుంటూ కూతుర్ల పెళ్లిళ్లు జరిపించాడు, రోజు లాగానే తన యజమాని పొలం వద్దకు వెళ్లి పని ముగించుకొని తన యజమాని కిషన్ రెడ్డి కొమరయ్య ఇద్దరు కలిసి కరెంటు మోటారు వేయడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించాడని కొమురయ్య భార్య కొమరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడడం సరియైనది కాదు

**జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్త వాసుదేవ రెడ్డి**

**భీమదేవరపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి....** ఎమ్మెల్యే స్థాయిలో ఉండి తన స్థాయిని మరిచి మాట్లాడడం హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి తగదని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్త వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్లో జరిగిన సమావేశంలో కౌశిక్ రెడ్డి జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ను అసభ్య పదజాలంతో మాట్లాడుతూ చేయి చేసుకున్న సంఘటన ఖండించారు. ఎమ్మెల్యే అనే సంగతి మర్చిపోయి వ్యవహరిస్తున్న కౌశిక్ రెడ్డి చైతగానితనం వల్లనే మీ నాయకులు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పుచేసి%శీ%దని అన్నారు టిఆర్ఎస్ నాయకులు తెలంగాణను లూటీ చేసింది అన్నారు. మీరు ఇస్తానన్న మూడెకరాల భూమి ,లక్ష రుణమాఫీ ఏమైందని ఎద్దేవ చేశారు. మీరు మాట తప్పి అధికారం పోగొట్టుకున్నారు కానీ మేము ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. మా నాయకులు రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు ఇచ్చిన మాట ప్రకారం పథకాలను నెరవేరుస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గతంలో ఏ పార్టీలో నుండి వచ్చావు ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.



# గిరి ప్రదీక్షణ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 12, ప్రజా జ్యోతి.**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేట ధోణ గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ ఆవరణలో రూ. 54లక్షలతో అంతర్గత రోడ్డు, సైడ్ డ్రైనేజీ, ఆలయ చుట్టూ గిరి ప్రదీక్షణ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి.అంతక ముందు ఎమ్మెల్యే, మేయర్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అంగరంగ వైభావంగా జరుగుతున్న శ్రీ గోదా దేవి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు.ఆలయ ఆవరణలో ఉన్న గోశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు రమేష్, కృష్ణ, వేణు మరియు అధికారులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, జనవరి 12, ప్రజా జ్యోతి.**
పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల విస్తృతికి యువత ముందుకు రావాలి

**అంతర్జాతీయ లయన్స్ క్లబ్ 320 జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి.**



**భీమదేవరపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి....** లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కె.వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని భారతరత్న పి.వి.స్వస్థలం వంగరలోని పి.వి.మనోహర్ రావు వ్యవసాయ క్షేత్రంలో శనివారంనాడు సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుధీర్గ చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్ సామాజిక సేవలతో పాటు అవసరార్థులకు ఎన్నో కార్యక్రమాలు అందించి పేరుగడిస్తున్న సంగతిని గుర్తుచేశారు. క్లబ్ బలోపేతానకి పటిష్ఠమైన సభ్యత్వం ముఖ్యమని ఆర్థికంగా వివిధ రంగాలలో స్థిరపడ్డ వారు లయనిజంలో చేరాలని ఇందులో యువత భాగస్వామ్యం కావాలని వెంకటరెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఉప గవర్నర్2 నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ చేస్తున్న కార్యక్రమాల ద్వారా తనకు జిల్లా ఉపగవర్నర్ అవకాశం దక్కిందని సమాజ సేవలో ముందుండే వారికి మరిన్ని అవకాశాలు దక్కుతాయని తెలిపారు.మనం ఎంత సంపాదిస్తామన్నది ముఖ్యం కాదని అందులో కొంత సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని కోరారు. భారతరత్న మాజీ ప్రధాని పి.వి.పేర లయన్స్ క్లబ్ శాఖను ఏర్పాటు చేసేందుకు వంగర భీమదేవరపల్లి మండల వాసులు ముందుకు రావాలని సుధాకర్ రెడ్డి సూచించారు.సీనియర్ లయన్ పెద్ది వెంకటనారాయణ గౌడు మాట్లాడుతూ తాను లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ చేపట్టిన అనేక కార్యక్రమాలలో భాగస్వామ్యం అయినానని కొన్ని కారణాల వల్ల తన సభ్యత్వం జనగామకు బదిలీ అయిందని తెలిపారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాలు భీమదేవరపల్లి మండలంలో విజయవంతంగా కొనసాగడానికి క్రుషి చేస్తానని తెలిపారు.కార్యక్రమాన్ని వంగర గ్రామంలో ఏర్పాటు చేసేందుకు సహకారాన్ని అందించిన సీనియర్



జర్నలిస్టు, సీనియర్ లయన్ పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ లయనిజం వల్ల సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో పరిచయాలు ఏర్పడడం ద్వార ఒక ఆత్మీయ బంధుత్వం ఏర్పడుతుందని ఏ సమస్య వచ్చినా ముందుకు వచ్చే మనస్తత్వం సభ్యుల్లో వుంటుందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల క్రితం వంగరలో ఆతిథ్యం యిచ్చిన సంగతి గుర్తుచేశారు.లయనిజంలో వున్న సభ్యులకు వంటగ్యాస్ ప్రమాదాలపై అవగాహన వుండాలని కోరారు .వంటగ్యాస్ భద్రతపై అవగాహన కల్పించే భాద్యతలు లయన్స్ క్లబ్ సంస్థలు తీసుకోవాలని కోరారు. గ్యాస్ లీకేజి సమయంలో టోల్ ఫ్రీ 1906 సమాచారం ఇవ్వాలని, సురక్ష రబ్బరు ట్యూబులు విధిగా వాడాలని దీని కాలపరిమితి ఐదు సంవత్సరాలని రబ్బరు ట్యూబ్ పై తయరీ తేది.కాలపరిమితి తేది ముద్రించబడి ఉంటుందని దానిని గమనించి సురక్ష రబ్బరు ట్యూబులు మార్చాలని సూచించారు. సభాద్యక్షులు లయన్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ క్యాలండెరిక్ ఈవెంట్ల ప్రకారం థౌజండ్ ఫిల్లర్స్ లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతకుముందు క్లబ్ సభ్యులు పేరొందిన వంగర కైలాస కళ్యాణి క్షేత్రాన్ని సందర్శించి అభిషేకాలు నిర్వహించారు.. మదన్ మోహన్ లయన్ ముఖ్యులను సత్కరించారు. పి.వి.కుమారుడు పి.వి.ప్రభాకర్ రావు ఏర్పాటు చేసిన పి.వి.మ్యూజియం సందర్శించి పి.వి.నరసింహారావు విగ్రహానకి పుష్పాంజలి ఘటించి పి.వి.ఎగ్జిబిట్లను,వాడిన వస్తువులను తిలకించారు. తేనీటీ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపగవర్నర్1 చంద్రశేఖర్ ఆర్యా,సంస్థ కార్యదర్శి వెంకన్న, కోశాధికారి రవి, సీనియర్ లయన్స్ దయాకర్,సంజీవయ్య, వామన్ రావు,సత్యం, ఉపేందర్,పాము సీను,చంద్రశేఖర్,రణధీర్ రెడ్డి,దడిగల సీను, పరికిపండ్ల వేణు,కరుణాకర్ రెడ్డి, తాల్లపల్లి సురేశ్ వంగర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,భీం రెడ్డి, రమేశ్, మొండయ్య,సతీష్ రెడ్డి,తిరుపతి రెడ్డి,కొత్తకొత్త దేవ స్థాన కమిటీ సభ్యులు శ్రీనివాస్, గోపాల్ రెడి,ముఖేశ్, నర్సయ్య, ప్రభు, ఎచ్చి రెడ్డి, సియచ్.గోపాల్,మల్లారెడ్డి పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న జాతరలో జె ఎస్ ఆర్ ఉచిత త్రాగునీటి కేంద్రాలు

**భీమదేవరపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి....**
జాతరకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకే జాతరలో చల్లని నీళ్ళను అందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకే జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆలోచన తో కొత్తకొండ జాతరలో వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతరలో త్రాగునీటిని అందిస్తున్నట్లు సురేందర్ రెడ్డి తెలిపారు.ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టి పెల్లి ఐలయ్య,ఆలయ ఈవో కిషన్ రావులతో కలిసి జెఎస్ఆర్ మినరల్ వాటర్ కేంద్రాలని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎదులపురం తిరుపతి, శ్రీ రామోజీ మొండయ్య ఉన్నారు.



## సంక్రాతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

**హసన్ పర్తి,జనవరి-12(ప్రజాజ్యోతి):**



హసన్ పర్తి మండలం మునిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ మునిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నద్దునూరు కిషన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ ఏరుకొండ శ్రీనివాస్ గారు మొదటి బహుమతిగా నద్దునూరి ఆశిష్ అండ్ టీం కి 5000 రూపాయలు అందించడం జరిగింది. రెండవ బహుమతిగా గన్నేర్ల శివకుమార్ అండ్ టీం కి 2500 రూపాయలు నదునూరి కిషన్ గారు ఇవ్వడం జరిగింది. బెస్ట్ బౌలర్ గా నదునూరి రాహుల్ కి 500 రూపాయలు నద్దునూరు శంకర్ గారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్డెన్ వారియర్స్ యూత్ అసోసియేషన్స్ అధ్యక్షులు పోతరాజు ప్రశాంత్ గారు మరియు వైస్ ప్రెసిడెంట్ నదునూరు పవన్ కుమార్ గారు యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు అని గ్రామ కాంగ్రెస్ పార్టీ తెలియజేసారు.

పండగకి ఊరెళ్తున్నవారు జాగ్రత్తలు పాటించండి

## వి. చేరలు సీఐ (హసన్ పర్తి)

**హసన్ పర్తి,జనవరి-12(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల ప్రజలకు పొలీస్ వారి సూచన: మీ ఇంటి భద్రత గుర్తించి ఈ కింది. సూచనలు పాటించండి ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి ు %జజ% కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి ఇంటి ఆవరణలో లైట్లు వెలిగేలా చూడండి. ఇంటి ముందు ప్రతిరోజూ శుభ్రం చేయమని పనివాళ్ళకు చెప్పండి. మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియజేయండి.అంటూ పలు జాగ్రత్తలు పాటించండి అంటూ హసన్ పర్తి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

